## ఉపాధి హామీ లో చేపట్టే పనులు

# పారదర్శకంగా నిర్వహించాలి డి ఆర్డి ఓ సురేష్






**విధుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 09**
ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనులు పారదర్శకంగా నిర్వహించాలని విధుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని డి ఆర్డి ఓ సురేష్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలంలో 3 వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. 17 గ్రామాల గ్రామ స్థాయి ఆడిట్ నివేదిక ను సామాజిక తనిఖీ డి ఆర్పి లు ప్రజా వేదికలో సమర్పించారు పనుల నిర్వహణ లో లోపం వహించిన ఫీల్డ్ అసిస్టెంట్ లను ప్రిసైడింగ్ అధికారి హెచ్చరించారు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేసి పథకాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్లాలన్నారు. చిన్న చిన్న పొరపాట్ల వల్ల విధుల్లో నిర్లక్ష్యం వహించిన టి ఏ లకు 2573 సి ఓ లకు 857 ఇసీలకు 565 పిఎస్ లకు 6550 రూపాయలు ఎఫ్ ఏ లకు 415 రూపాయలను రికవరీ కి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆదిత్య అంబుడ్స్ మెన్ వీరమల్ల ఎంపీవో ప్రేమలత ఎస్ఆర్పి స్వామి టి ఏ లు అశోక్ వెంకట్ రెడ్డి శృతి అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం వరద బాధితులకు అండగా నిలుద్దాం

# మానవత్వాన్ని చాటుకుందాం






**మైనంపల్లి సోషల్ సర్వీసు ఆర్గనైజేషన్ కృషి అమోఘమైనది**

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 09**
అకాల వర్షాలతో అతలాకుతలం అయిన ఖమ్మం ప్రజానీకాన్ని అన్ని విధాలుగా అందుకునేందుకు ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు రావాలని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మైనంపల్లి సోషల్ సర్విస్ ఆర్గనైజేషన్ అధ్వర్యంలో ఖమ్మం ప్రజల సహాయార్థం నిత్యావసర వస్తువులను అందించే కార్యక్రమాన్ని కొంపల్లి లోని మైనంపల్లి హన్మంతరావు నివాసంలో ఆయన ముఖ్య అతిథి గా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అకాల వర్షాలతో ఖమ్మం ప్రజలు ఆస్తులతో పాటు ఆప్తులను పోగొట్టుకున్నారని ఇలాంటి కష్ట సమయంలో వారిని మానవతా దృక్పథంతో ప్రజలందరూ ఆదుకునేందుకు మందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు టీ పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలి పెద్ది సుధీర్ రెడ్డి డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి ఉప్పల్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి లు ప్రవీణ్ రెడ్డి కొలను హన్మంత్ రెడ్డి నక్క ప్రభాకర్ గౌడ్ కూన్న శ్రీశైలం గౌడ్ భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

### రాకాసి తండా వాసులకు ఆహారం త్రాగు నీరు అందించిన కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్



**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి సెప్టెంబరు 09:** గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మున్నేరు వరద ప్రవాహం తో ఉప్పొంగడం తో మండలంలోని రాకాసి తండా పూర్తిగా కొట్టుకు పోవటంతో పరిసర ప్రాంతాలు మొత్తం మునిగిపోయి దిక్కు తోచని స్థితిలో ఉన్న రాకాసి తండా ప్రజలకు నేను ఉన్నానంటూ ఉన్నం రాజశేఖర్ ఆహారం త్రాగు నీరు అందజేశారు రాకాసి తండా ప్రజలకు సోమవారం దమ్మాయి గూడెం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ స్వచ్ఛందంగా సొంత ఖర్చులతో మూడు వందల మందికి ఆహారం త్రాగు నీరు ఏర్పాటు చేసి స్వయంగా ఆ పరిసర ప్రాంతాల ప్రజల్ల దగ్గరకు వెళ్లి అందించారు మరియు తండా ప్రజల కొరకు రోజు వచ్చి తన వంతుగా అండగా నిలిచారు అందుకు స్పందించిన రాకాసి తండా ప్రాంత ప్రజలు ఉన్నం రాజశేఖర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు న్నదాన కార్యక్రమంలో తహసిల్దార్ పీవీ రామకృష్ణ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ఎంపీఓ సూర్యనారాయణ పంచాయతీ కార్యదర్శి అనూష మండల కాంగ్రెస్ నాయకులు పత్తి నాగేశ్వరరావు మాజీ ఎంపీటీసీ పాపా నాయక్ ఆశీర్వాదం రమణ షకీల్ నాగుల్ మీరా మోహన్ మధార్ తదితరులు పాల్గొన్నారు

## పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

# వినాయకుడికి అన్న పూజ



మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయకునికి గద్నాభిషేకం పెరుగు అభిషేకం సువర్ణ పుష్పార్చన పంచామృత అభిషేకం మొదలగు కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు అక్కినపల్లి సందీప్ సిహెచ్ శ్రీనివాస్ మహిళా సంఘం అధ్యక్షురాలు పుల్లూరి మధుమిత నవీన్ కంభంపాటి మనీష్ మంచాల రాజేష్ ఎల్మ్మ రవి కొత్త నవీన్ దొంతుల లక్ష్మీనారాయణ కోట కిరణ్ చాడ సురేష్ సందీప్ అరుణ్ చాడ చందు కటకం శంకర్ వెలగందుల లక్ష్మీనర్సయ్య బండారి గోపి తాటి పాముల లక్ష్మీపతి ఎలగందుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు



### అంగన్ వాడి సెంటర్ లో పోషణ మహోత్సవ కార్యక్రమం



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 09:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల కేంద్రంలోని అంగన్ వాడి మూడవ సెంటర్ లో పోషణ మహోత్సవ కార్యక్రమాన్ని అంగన్ వాడి టీచర్ మల్లమ్మ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్ మల్లమ్మ మాట్లాడుతూ గర్భిణీలు చిన్న పిల్లల తల్లులు పౌష్టిక ఆహారం తీసుకోవాలని అన్నారు. ఆకు కూరలు పండ్లు కూరగాయలు పాలు గుడ్లు ప్రతిరోజు తినే ఆహారంలో ఉండేలా చూసుకోవాలని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో తల్లులు గర్భిణీలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

### ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 09:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా కవి పద్మ విభూషణ్ శ్రీ కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి డి ఆర్ డి ఓ సురేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య మండల పర్యవేక్షకులు ఎంపీడీవో సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్ ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఆలేరు సాధన కమిటీ చేత సన్మానం అందుకున్న జర్నలిస్టు చింతకింది కృష్ణ



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబరు 09:** జర్నలిస్టు డే పురస్కరించుకొని ఆలేరు సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీజేయు జిల్లా కార్యవర్గ సభ్యుడు జర్నలిస్టు చింతకింది కృష్ణను ఆ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం పోరాట కమిటీకి సహకరిస్తానని తెలిపారు. ఎన్నో పోరాటాలకు నిలయంగా ఆలేరు నిలిచిందని కొనియాడారు. నాటి తెలంగాణ ఉద్యమంలో కూడా ఆలేరు అగ్ర భాగాన నిలిచిందని గుర్తు చేశారు. ప్రజా సమస్యలను వెలికి తీయడంలో ముందుంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ నిజాయితీ తో జర్నలిజానికి సేవలు అందిస్తానని పేర్కొన్నారు.

### టి పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ ను సన్మానించిన టిపిపిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి సెప్టెంబరు 09:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు ఆద్వర్యంలో సోమవారం హైదరాబాద్ లోని మహేష్ గౌడ్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాకిటి సత్యం రెడ్డి కూన గోవర్ధన్ రుత్త నారాయణ కొమ్ముల చిన్నారెడ్డి అందె మారుతి తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు

